రౌండ్ల వారీగా నాగర్‌కర్నూల్‌లో

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్
1.	4049	4994
2.	3781	4537
3.	4463	5097
4.	4592	3906
5.	3975	4904
6.	4123	4152
7.	5546	4475
8.	5036	4506
9.	5428	4833
10.	4756	4339
11.	4826	3486
12.	5370	4658
13.	4720	4366
14.	4986	3147
15.	4684	3722
16.	4286	4360
17.	4425	4675
18.	4403	4694
19.	1982	1976
పోస్టల్	1048	283
మొత్తం	86198	80827

అంబరాన్నంటిన సంబరాలు



పెంట్లవెల్లిలో సంబరాలు నిర్వహిస్తున్న కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి/పెంట్లవెల్లి/కోడేరు: కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు ఆదివారం నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. పటాకులు కాల్చి నృత్యాలు చేశారు. ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ శశిరేఖ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, బాలస్వామి పాల్గొన్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటు మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్, కొండూరు, గోపులాపురం బైక్ ర్యాలీ తీశారు. మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, నర్సింహనాయుడు, గోవింద్, రాముడు, రాఘవేంద్ర, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కోడేరు మండల కేంద్రంతో పాటు జనుంపల్లి, తీగలపల్లి, బావాయిపల్లి ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు గెలుపొందడంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మాజీ సర్పంచ్, ఎస్‌వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్, మాజీ ఉప సర్పంచ్ నక్క రాములు, ఉమాపతిరావు, అనిల్‌రెడ్డి, పాండేళ్ళ నాగయ్య, మహిపాల్‌రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.



కోడేరు మండలం బావాయిపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

అచ్చంపేట నియోజకవర్గం..

నియోజకవర్గంలో అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, ఉప్పునుంతల, పదర ,వంగూరు, చారకొండ మండలాల పరిధిలో మొత్తం 2,43,129 మంది ఓటర్లకు గాను 1,93,768 మంది ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు చిక్కుడు వంశీకష్ణకు1,15,337 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వ బాలరాజుకు 66,011 ఓట్లు వచ్చాయి. చిక్కుడు వంశీకృష్ణకు 49, 326 ఓట్ల మెజార్టీటీ లభించింది.

అచ్చంపేట నియోజకవర్గంలో రౌండ్ల వారీగా..

రౌండ్లు	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ
1.	4,271	5,940	197
2.	3,952	7,117	340
3.	3,512	5,375	234
4.	4,277	5,808	207
5.	3,310	5,337	209
6.	3,783	6,254	246
7.	2,991	6,504	284
8.	2,847	5,625	274
9.	3,696	5,994	292
10.	4,463	6,048	157
11.	3,492	6,160	151
12.	3,651	6066	275
13.	2,651	5,859	389
14.	3,729	5,227	174
15.	3,045	5,697	127
16.	1,454	3,218	95
17.	2,339	5.085	116
18.	3,795	6,964	125
19.	3,047	5,814	132
20.	1,356	3,669	177
పోస్టల్	350	1,576	66
మొత్తం	65,011	1,15,337	4,267

హోరెత్తిన నినాదాలు..



మన్ననూర్‌లో కాంగ్రెస్ నాయకుల విక్టరీ సంకేతం

అచ్చంపేట రూరల్/ఉప్పునుంతల/వంగూరు/లింగాల/బల్మూరు/మన్ననూరు: అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం సాయంత్రం అచ్చంపేట పట్టణంతో పాటు ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. పటాకులు కాల్చి ప్రధాన కూడళ్లలో స్వీట్లు పంచి పెట్టారు. అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ, కపిలవాయి చంద్రమోహన్, గోపాల్‌రెడ్డి, రామనాథం, రమేష్‌రెడ్డి, మాధవరెడ్డి, కౌన్సిలర్ సునీతారెడ్డి, సంతోష్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్, రాహుల్‌రెడ్డి, రాజేష్, మహబూబ్‌అలీ, ఖాజా పాల్గొన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంతో పాటు జప్తీ సదగోడు, మామిళ్లపల్లి, వెల్టూరు, పెనిమిళ్ల, దేవదారికుంట తండా తదితర గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. డీజే చప్పుళ్లతో డ్యాన్సులు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కట్టా అనంతరెడ్డి, నాయకులు తిప్పర్తి నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వంగూరు మండల కేంద్రంలో పలు గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు. లింగాల, అమ్రాబాద్, పదర, బల్మూరు మండల కేంద్రంలో పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. శ్రీనివాస్‌రాథోడ్, లింగాల పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య ఉన్నారు.



లింగాలలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

రంగులు చల్లుకొని.. స్వీట్లు పంచుకొని

అచ్చంపేట: సార్వత్రిక ఎన్నికల్లో అచ్చంపేట అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విజయం సాధించడం పట్ల నల్లమలలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అభిమానాలు, కార్యకర్తలు, నాయకులు రంగులో చల్లుకొన్ని స్వీట్స్ పంచుకున్నారు. నియోజకవర్గంలోని అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, ఉప్పునుంల, పదర, వంగూరు, చారకొండ మండలాల్లో టీఆర్ఎస సంబరాలు అంబరాన్ని అంటాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెలికొండ చౌరస్తా వద్దకు చేరుకున్న కార్యకర్తలు ప్రత్యేక వాహనంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉదయం 7గంటల నుంచే ప్రజలు టీవీలకు అతుకపోయారు. విజయం ఎవరిని వరిస్తుందోనని ఉత్కంఠగా ఎదురుచూశారు.

ధ్రువీకరణ పత్రం అందుకొన్న వంశీకృష్ణ

అచ్చంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఎన్నికల రిట్నరింగ్ అధికారి గోపిరాం చేతుల మీదుగా ఆయన అనుచరులు, మద్దతుదారుల సమక్షంలో ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి కుంట, గుంటకు నీరు అందిస్తానన్ని ప్రజలకు చేవ చేస్తూ రుణపడి ఉంటామని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకొంటానన్నారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం తాను ఎల్లావేలలా అందుబాటులో ఉంటానన్నారు.

కొల్లాపూర్‌లో రౌండ్‌ల వారీగా పోలైన ఓట్లు

రౌండ్ సంఖ్య	జూపల్లి కృష్ణారావు (కాంగ్రెస్)	బీరం హర్షవర్ధన్‌రెడ్డి (బీఆర్ఎస్)	ఎల్లేని సుధాకర్‌రావు (బీజేపీ)
1.	4,824	3,499	1,035
2.	4,973	3,466	1,114
3.	4,403	3,213	1,387
4.	3,803	2,321	1,825
5.	4,332	3,736	1,291
6.	4,491	3,293	916
7.	4,360	2,811	1,276
8.	5,433	2,961	726
9.	4,983	2,633	1,592
10.	5,285	3,055	1,327
11.	5,044	3,099	730
12.	4,382	3,342	916
13.	5,172	3,281	542
14.	4,647	3,474	683
15.	4,760	4,140	1,062
16.	4,708	3,479	870
17.	4,925	3,535	920
18.	5,142	3,532	930
19.	4,886	3,145	653
20.	879	650	131
మొత్తం	91,853	62,872	20,006
పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇలా...			
	1,019	374	130

కల్వకుర్తిలో రౌండ్ల వారీగా వివరాలు

రౌండ్	బీజేపీ	కాంగ్రెస్	బీఆర్ఎస్
1	3238	4412	2824
2	2854	3290	3413
3	3322	4796	2818
4	3794	4273	2818
5	3492	4700	1985
6	3269	4351	1787
7	3252	3672	2106
8	4195	4174	1755
9	4344	4089	2305
10	3015	5025	2870
11	3306	4233	2307
12	3969	4578	2307
13	5617	2839	2214
14	5474	2342	1459
15	5261	2875	1921
16	3096	4485	2042
17	3405	4106	2485
18	2785	3648	2101
19	2281	3170	1422
పోస్టల్	479	800	209
మొత్తం	70448	75858	42847

అవినీతి చిట్టా తీస్తాం...



తెలకపల్లిలో ..

కందనూలు/తెలకపల్లి/తాడూరు: బీఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి చిట్టాను బయటికి తీస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సంచలన వాఖ్యలు చేశారు. ఆదివారం ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ విజయోత్సవ ర్యాలీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞలు తెలిపారు. అంతకుముందు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలకపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. మహిళలు, యువకులు నృత్యాలు చేశారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, ప్రకాష్, రామకృష్ణ, పాల్గొన్నారు.



తెలకపల్లి మహిళా కార్యకర్తల విజయోత్సవ ర్యాలీ



తాడూరులో

బాణాసంచా కాల్చి..



చారకొండ మండలం జూపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చారకొండ/వెల్దండ: కల్వకుర్తి, అచ్చంపేట్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, వంశీకృష్ణ లు భారీ మెజార్టీలో గెలుపు పొందడంతో మండల కేంద్రంతో జూపల్లి, చంద్రాయన్‌పల్లి, తుర్కలపల్లి, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి, నినాదాలు చేశారు. నాయకులు మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, వెంకట్ గౌడ్, సిరాజ్, రామదాసు, మల్లయ్య ఉన్నారు. అదేవిధంగా కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి ఘనవిజయం సాధించడంతో మండల కేంద్రంతో పాటు పోతేపల్లి, బైరాపూర్, తదితర గ్రామాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.



చంద్రాయన్‌పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

అనిరుధ్‌రెడ్డి గెలుపుపై హర్షం..

ఊర్కొండ: జడ్చర్ల ఎమ్మెల్యేగా అనిరుధ్‌రెడ్డి గెలుపొందడంతో మండలంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని స్టేజీ వద్ద పటాకులు కాల్చి నినాదాలు చేశారు. నిఖిల్‌రెడ్డి, రమేష్‌నాయక్, మనోహర్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఊర్కొండ స్టేజీ వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

కందనూలులో పోటాపోటీ..

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ నియోజవకర్గానికి సంబంధించిన ఎన్నికల ఫలితాలు చాలా ఉత్కంఠగా సాగాయి. రౌండురౌండుకు ఫలితాలు మారుతుండడంతో ఎవరు గెలుస్తారనే దానిపై ప్రతి ఒక్కరూ ఉత్కంఠగా ఎదురు చూశారు. ఈ ఉత్కంఠ పోరులో చివరికి కాంగ్రెస్‌కు విజయం దక్కింది. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా 14 మంది బరిలో ఉన్నా ప్రధానంగా కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, బీఆర్ఎస్ తరుపున పోటీ చేసిన మర్రి జనార్దన్‌రెడ్డి మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఆదివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ముందుగా నియోజకవర్గంలోని తిమ్మాజిపేట మండలం లెక్కింపు జరగడం మర్రి జనార్దన్‌రెడ్డికి సొంత మండలం బీఆర్ఎస్‌కు అధిక్యం వచ్చింది. మొదటి రౌండ్ పూర్తయ్యేసరికి 945, రెండోరౌండ్ పూర్తయ్యేసరికి 1701, మూడో రౌండ్ పూర్తయ్యేసరికి 2370 ఓట్లు బీఆరెస్‌కు అధిక్యం వచ్చింది. తరువాత నాలుగో రౌండ్ నుంచి 7వ రౌండ్ వరకు బిజినేపల్లి మండలం కావడంతో ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి బీఆర్ఎస్‌కు 1356 ఓట్లు మెజారిటీ వచ్చింది. తరువాత 8 నుంచి 12 రౌండ్‌లు నాగర్‌కర్నూల్ టౌన్, రూరల్‌కు సంబంధించినవి కావడం, ఇక్కడే బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బపడింది.12 రౌండ్‌లు పూర్తయ్యే సరికి కాంగ్రెస్ అభ్యర్థికి 2058 ఓట్ల మెజారిటీ వచ్చింది. అనంతరం తెలకపల్లికి సంబంధించి 13 నుండి 16 రౌండ్ వరకు తెలకపల్లికి సంబంధించిన పోలింగ్ బూత్‌లు కావడంతో కాంగ్రెస్‌కు మరింత అధిక్యం పెరిగింది. 16 రౌండ్‌లు పూర్తయ్యే సరికి కాంగ్రెస్ మెజారిటీ 5139కి చేరుకున్నది. తాడూర్‌కు సంబంధించిన 17,18 రౌండ్‌లు పూర్తయ్యే సరికి మెజారిటీ కాస్త తగ్గి 4589కి చేరుకుంది. 19వ రౌండ్‌లో కాంగ్రెస్ అధిక్యం మరింత తగ్గి 4604కు చేరుకుంది. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిసి 5371 మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి గెలుపొందాడు.

ప్రజా తీర్పును శిరసా వహిస్తా

కందనూలు: నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పది సంవత్సరాల నుంచి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన ఆదర అభిమానాలు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని, నియోజకవర్గాన్ని 60 ఏళ్లలో జరగని రీతిలో ఎంతో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. అటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగిస్తూ, ప్రజలకు సేవలు అందిస్తూనే మరో వైపు ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించానన్నారు. గెలుపు, ఓటమిలు సర్వసాధారణం అని, ఓటమి అనేది భవిష్యత్తులో గెలుపునకు నాంది అవుతుందన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలను సేవలను అందిస్తానని తెలిపారు.

నల్లమలలో హస్తం విజయం

అచ్చంపేట: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించింది. నల్లమల ఓటర్లు ఎవరి ఊహకందని రీతిలో హస్తం అభ్యర్థికి పట్టం కట్టారు. నియోజకవర్గ ప్రజలు డాక్టరు వంశీకృష్ణను బలపరుస్తూ తీర్పు నిచ్చారు. ఈ ఎన్నికల్లో చిక్కుడు వంశీకృష్ణకు 49,326 ఓట్ల భారీ మోజార్టీతో గెలుపొందారు. నల్లమలలో బీఆర్ఎస్ చిత్తుగా ఓడింది. జిల్లా కేంద్రంలోని నెలికొండ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం ఉదయం 8గంటలకు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. భారీ బందోబస్తు మధ్య కౌటింగ్ కొనసాగింది. నియోజవకర్గంలో మొత్తం 274 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు 20 రౌండ్లు కొనసాగింది. మొదటి రౌండు నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధిక్యం కొనసాగించారు. జిల్లా ఎన్నకల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్, అబ్జర్వర్ సతీష్ కౌటింగ్ హాల్‌లో ఉంటూ ఓట్ల లెక్కింపు పరిశీలించారు.

అసెంబ్లీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు చిక్కుడు వంశీకష్ణకు 1,15,337 ఓట్లు రాగా, ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వ బాలరాజుకు 66,011 ఓట్లు పోలయ్యాయి. చిక్కుడు వంశీకృష్ణకు 49,326 ఓట్ల అధ్యికం లభించింది. బీజేపీ అభ్యర్థి సతీష్ మాదిగకు 4,267 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి మోత్కురి నాగర్జునకు 1,189, వైటీపీ అభ్యర్థి కుంద మల్లిఖార్జున్ 239, బీఎంపీ కొండపల్లి రాములు 103, పీఎస్పీ అభ్యర్థి కొయ్యల శ్రీనివాస్77, డీఎస్పీ అభ్యర్థి చింతాసాయిబాబు 350, ఏడీఆర్‌పీ అభ్యర్థి గుద్దటిబాల్‌రాజు 852, అబాద్ పార్టీ అభ్యర్థి సత్యం194, ఇండిపెండెంట్ అభ్యర్థులు చారకొండ కృష్ణమ్మ 530, ప్రవీణ్ కుమార్ 209, అరగండ రవి 745, బెజవాడ రవికుమార్ 2,684,కు ఓట్లు వచ్చాయి. బీఎల్ఎఫ్ అభ్యర్థి బొండుపల్లి శేఖర్ 701, ఎస్‌పీ అభ్యర్థి మోడమోల్ల రాజమౌళి 219, ఇండిపెండెంట్ అభ్యర్థి వెలిమెంటి రాజేష్ 404, నోటా 2,255 ఓటు పోలయ్యాయి.

ఆచారి ఆరోసారి ఆగం



కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వస్తున్న ఆచారి

కల్వకుర్తిరూరల్: భారతీయ జనతాపార్టీ అభ్యర్థి ఆచారి 5 సార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆరోసారి ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆయన బలంగా నమ్మారు. ప్రజల్లో తనపై సానుభూతి ఓట్ల రూపంలో చూపిస్తారని అనుకున్నారు. అయితే మరోసారి ఆచారికి ఓటమి తప్పలేదు. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డినారాయణరెడ్డిపై 5418 ఓట్లతో ఓడిపోయాడు. మొదట 1994లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 1999లో తెలుగుదేశం, బీజేపీ పొత్తు ఉండడంతో ఆయన పోటీ చేయలేదు. 2004లో, 2009లో, 2014లో, 2018లో పోటీ చేసి ఓడారు. ఆరోసారి 2023లో కూడా ఓటమిపాలవడంతో ఆచారి కన్నీటి పర్యంతమయ్యారు.

సొంత గ్రామాల్లో సత్తాచాటిన అభ్యర్థులు

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ నియోజకవర్గం శాసన సభ ఎన్నికల ఫలితాల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే ప్రధానంగా పోటీ కొనసాగింది. ఇతర గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల్లో ఫలితాలు ఎలా ఉన్నా పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ సొంత గ్రామాల్లో సత్తా చాటారు. కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి తన సొంత గ్రామమైన నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో మొత్తం 3880 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్‌కు 2180 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 1328 ఓట్లు పోలయ్యాయి. బీఎస్పీకి 168ఓట్లు పోలవ్వగా, మిగతా 204 ఓట్లు ఇతరులకు వచ్చాయి. పోలైన ఓట్లలో 56 శాతం కాంగ్రెస్‌కు రాగా, 34 శాతం బీఆర్ఎస్‌కు వచ్చాయి. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి సొంత గ్రామం తిమ్మాజిపేట మండలం నేరేళ్లపల్లిలో మొత్తం 1285 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బీఆర్ఎస్‌కు 785 ఓట్లు నమోదు కాగా, కాంగ్రెస్‌కు 356 ఓట్లు పోలయ్యాయి. మిగతా ఓట్లలో బీఎస్పీకి 36 ఓట్లు రాగా, 108 ఓట్లు స్వతంత్ర్య అభ్యర్థులకు దక్కాయి. కాంగ్రెస్ గెలుపు అనంతరం కూడళ్లలో ర్యాలీలు నిర్వహించారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దేరు రూరల్: మండలంలోని రంగాపురానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ద్యాపర్ల రాముడు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి స్థానిక నాయకులతో కలసి గ్రామంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబాని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య, వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



జూపల్లిలో కార్తీక మాస పూజల్లో

చారకొండ: కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలోని జూపల్లిలో హనుమాన్ దేవాలయంలో కార్తీక పూజలు నిర్వహించి, ఆకు పూజ చేశారు. అనంతరం శివుడికి అభిషేకం నిర్వహించారు. భక్తులు భక్తి కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో సిర్సన గండ్ల దేవాలయ కమిటీ, జూపల్లి దేవాలయ కమిటీ సభ్యులు తిరుపతాచారి, వెంకటయ్య గౌడ్, కొండల్ గౌడ్, శ్రీను, భాస్కర్, చంద్రయ్య, లింగయ్య, జంగయ్య, రవి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మామను హత్య చేసిన అల్లుడికి రిమాండ్

ఉప్పునుంతల: కట్నంగా ఇచ్చిన పొలం ఇవ్వడం లేదని మామను హత్య చేసిన అల్లుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ గురువారం తెలిపారు. మండలంలోని మర్రిపల్లిలో గత నెల 30న అర్ధరాత్రి సోనమోని వెంకటయ్యను హత్య చేసిన కేసులో నిందితుడైన అతని అల్లుడు ఉప్పునుంతలకు చెందిన గడ్డం సాయిబాబును ఆదివారం అరెస్టు చేసి అచ్చంపేట కోర్టులో హాజరుపర్చగా.. మెజిస్ట్రేట్ నిందితుడిని రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ చెప్పారు.